# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 18 ఆగస్టు 2024

తెలంగాణ ప్రాంతీయం




## భూముల సమస్యలన్నిటికీ శాశ్వత మార్గదర్శకాలను రూపొందించాలి

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 (నినాదం న్యూస్)**
పోడు భూముల సమస్యల పై అధికారులు లోతైన అధ్యయనం చేపట్టి, లోటుపాట్లను వెలికితీసి, పోడు భూముల సమస్యలన్నింటికి శాశ్వత ముగింపు పలికేలా మార్గదర్శకాలను రూపొందించాలని అటవీ, పర్యావరణ శాఖా మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. అటవీ అధికారులకు,గిరిజనులకు మధ్య నెలకొన్న ఘర్షణను నివారించి, సహృద్భావ వాతావరణ నెలకొనేలా విధివిధానాలు రూపొందించాలని మంత్రి ఉన్నతాధికారులకు సూచించారు. శనివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో అటవీ మంత్రిత్వ శాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో పోడు భూముల సమస్యల పై సమీక్షా సమావేశం జరిగినది. ఈ సందర్భంగా పోడు భూములు విస్తరించి ఉన్న నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, పలు జిల్లాల కలెక్టర్ లు, ఐటిడిఏ పిఓలు, డిఎఫ్ఓలు తదితరులతో మంత్రులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇప్పటివరకు ఆయా జిల్లాల్లో పంపిణీ చేసిన పోడు భూముల వివరాలు, పోడు హక్కులు, తగాదాలు, అడవులు ఆక్రమణ తదితర అంశాల పై చర్చించారు. ఈ సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పిసిసిఎఫ్ (హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్ఎం డోబ్రియాల్, పిసిసిఎఫ్(వైల్డ్ లైఫ్) ఏలుసింగ్ మేరు, సిసిఎఫ్ ప్రియాంక వర్గీస్, డిప్యూటీ సెక్రటరీ శ్రీలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ ఎ శరత్, ట్రైబల్ వెల్ఫేర్ అడిషనల్ డైరక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, ట్రైబల్ కల్చరల్ రీసర్చ్ అండ్ ట్రెయినింగ్ ఇన్స్టిట్యూట్ జాయింట్ డైరక్టర్ సముజ్వల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ పోడు భూముల సమస్య పై సమగ్ర అధ్యయనం చేసి పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని, పోడు భూములు ఎన్ని ఎకరాల్లో విస్తరించి ఉన్నాయి..? ఎంతమందికి పోడు పట్టాల పంపిణీ జరిగినది..? పోడు పట్టాలు పొందిన వారిలో అనర్హులెవరైనా ఉన్నారా ..? స్వీకరించిన దరఖాస్తులు ఎన్ని ..? తదితర అంశాల పై ఆయా జిల్లాల కలెక్టర్లు సునిశిత పరిశీలన చేపట్టి నివేదిక రూపొందించాలని మంత్రి సూచించారు. ఇప్పటివరకు పంపిణీ చేసిన పోడు భూముల వివరాలను మంత్రి సురేఖ అధికారులను ఆరా తీయగా, ఇండివిడ్యువల్ ఫారెస్ట్ రైట్ కింద 6,51,822 దరఖాస్తులు రాగా 2,30,735 మంది -మిగతా 2లో

## అవినీతికి కేరాఫ్... కోదాడ ఎంఆర్ఓ ఆఫీస్



-మిగతా 2లో

**రెవెన్యూ కార్యాలయం అంత అవినీతిమయం...**
**ప్రభుత్వం మారిన పద్ధతి మార్చుకొని అధికారులు**
**కలెక్టర్కు ఫిర్యాదు చేసిన బాధితులు...**

**కోదాడ,ఆగస్టు 17(నినాదం న్యూస్):**
గత ప్రభుత్వం లో అవినీతిలో రాజ్యమేలుతోందని ప్రజలు ఆ ప్రభుత్వానికి చరమగీతం పాడి నీతివంతమైన పాలన అందిస్తామని ఎన్నికల్లో హామీలు ఇచ్చిన పార్టీ నాయకులను అందలమెక్కించారు. కాగా ప్రభుత్వం మారిన ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు మాత్రం పద్ధతి మార్చుకోలేదు అందుకు తార్కాణం కోదాడ తాసిల్దార్ కార్యాలయం ఈ కార్యాలయంలో అవినీతి మూడు పువ్వులు ఆరు కాయలుగా కళకళలాడుతోంది. కంచే చేను వేసిన చందంగా రెవెన్యూ అధికారులకు రైతుల కష్టసుఖాలు తెలుస్తాయి అని ఉద్దేశంతోటి గతంలో ఉన్న ప్రభుత్వం రెవెన్యూ శాఖకు భూ రిజిస్ట్రేషన్ బాధ్యతలు అప్పజెప్పడంతో రెవెన్యూ అధికారులు కూడా రైతులను పీడిస్తూ వాటి రిజిస్ట్రేషన్లకు డబ్బులను అందినకాడకల్లా దోచుకుంటున్నారు.
పై అధికారులు లంచాల కోసం కింద అధికారులతో పనులు చేయించుకుని దొరికినప్పుడు వారిని బలి పశువులుగా చేస్తున్నారు. ఇటీవల ధరణి ఆపరేటర్ వెంకయ్య రైతులను పైసలు అడుగుతూన్న ఆడియో సోషల్ మీడియాలో వైరల్గా మారడంతో ఆయ నను విధులనుండి తొలగించారు.

## బాధ్యులను కఠినంగా శిక్షించాలి

**- వైద్యురాలిపై జరిగిన హత్యాచారంపై కేజీబీవీ నిరసన**
**- పల్లెదవఖానలో నిరసన తెలిపిన వైద్య సిబ్బంది**



**కారేపల్లి, ఆగస్టు 17 (నినాదం న్యూస్):**
కలకత్తాలో పీజీ వైద్యురాలిపై జరిగిన హత్యాచార సంఘటనపై కారేపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాల, కళాశాల శనివారం నిరసన తెలి పారు. పాఠశాల, కళాశాల విరామం సమయంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి కొవ్వొత్తులు వెలిగించి నినాదాలు చేశారు. హత్యాచారం జరగడం అత్యంత దారుణమని ఈ సందర్భంగా ఎస్ఓ జి ఝాన్సీ సౌజన్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలకు పూర్తిస్థాయిలో రక్షణ లేకపోవడం, చట్టాల అమలులో జాప్యత మూలంగానే ఇటువంటి అఘాయిత్యాలు జరుగుతున్నాయని అన్నారు. హత్యాచారం చేసిన బాధ్యులను గుర్తించి ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా ఇప్పటికైనా మహిళలకు భద్రత, తగిన రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

**గాంధీ నగర్ పల్లె దవాఖాన వైద్య సిబ్బంది నిరసన**
దేశవ్యాప్తంగా వైద్యులు, వైద్య సిబ్బంది చేపడుతున్న నిరసనల్లో భాగంగా శనివారం కారేపల్లి మండల పరిధిలోని గాంధీనగర్ పల్లె దవాఖానాలో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది నిరసన తెలుపుతూ రాబోయే రోజుల్లో వైద్య సిబ్బంది చేపట్టే కార్యక్రమాలకు తాము పూర్తి స్థాయిలో సంఘీభావం తెలుపుతున్నామని తెలియ జేశారు. వైద్యురాలు ప్రబంధ, ఏఎన్ఎం శ్యామల, ఆశా కార్యకర్తలు, కస్తూరిబా గాంధీ అధ్యాపకులు బి వసంత, కృష్ణవేణి, సమీన కౌసర్, స్వాతి, కవిత, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## విలువైన హాష్ ఆయిల్ స్వాధీనం




**కుత్బుల్లాపూర్, ఆగస్టు 17 (నినాదం న్యూస్)**
లక్షల విలువ చేసే హాష్ ఆయిల్ విక్రయిస్తున్న అల్ల సింహాచలం(27) అనే వ్యక్తిని బాలానగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణ ఆంటీ - నార్కోటిక్స్ బ్యూరో, బాలానగర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్ లో 10లక్షల 33వేలు విలువ గల 1292 గ్రాముల హాష్ ఆయిల్ (258బాటిల్స్) ను స్వాదీనం పరుచుకుని సంబంధిత వ్యక్తిని రిమాండ్ కు తరలించామని పోలీసులు తెలిపారు. షాపూర్ నగర్ లోని బాల నగర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీసీపీ సురేష్ కుమార్ వివరాలు వెల్లడించారు. బిజెపి తరఫున వివరాల ప్రకారం గత రెండేళ్ల నుండి అరకులో తక్కువ ధరకు హాష్ ఆయిల్ ను కొనుగోలు చేస్తున్న సింహాచలం , హైదారాబాద్ కు తీసుకొచ్చి ఎక్కువ ధరకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నాడు. సమగ్రమైన సమాచారంతో ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో బాలానగర్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి హష్ ఆయిల్ ను అది అమ్ముతున్న వ్యక్తిని పట్టుకున్నారు. నిందుతుడు వద్ద నుండి యూసఫ్ గూడ కు చెందిన షిండే సాయి చరణ్, బన్నీ ఉదయ్ భాను, అమీర్ పెట్ కు చెందిన రాపర్తి ఉదయ్, ఉప్పల్ కు చెందిన వికాస్ అనే నలుగురు కొనుగోలు దారులను గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నామనీ డిసిపి పేర్కొన్నారు. ఈ దాడుల్లో అల్ల సింహాచలంతో పాటు మరో ఏడుగురు డ్రగ్ సప్లేయర్స్ పరారీలో ఉన్నట్లు గుర్తించామని, ప్రస్తుతం వారు పరారీ లో ఉన్నట్టు డిసిపి సురేష్ కుమార్ వివరించారు. హెయిర్ స్టైల్ విక్రయిస్తున్న అల్ల సింహాచలంలో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు డిసిపి విలేకరి సమావేశంలో తెలిపారు.

**శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద భారీగా గంజాయి పట్టుకున్న ఎస్ఓటి పోలీసులు**
హైదరాబాద్ శంషాబాద్లో భారీగా గంజాయి పట్టుకున్నారు పోలీసులు. సినిమా తరహాలో కంటైనర్ను వెంబడించారు పోలీసులు. కంటైనర్లో 800 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కెమికల్ డ్రమ్స్ మధ్యలో గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించారు. ఐదుగురు సభ్యులు గల ముఠాను సైబరాబాద్ ఎస్ఓటి పోలీసులు అదుపులో తీసుకున్నారు. ఈ మేరకు మీడియా సమావేశంలో డీసీపీ శ్రీనివాస్ వివరాలను వెల్లడించారు. ఒడిశా నుంచి మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్న ముఠాలోని ఐదుగురిని ఎస్ఓటి పోలీసులు అరెస్ట్ చేశామని, గంజాయి విలువ రూ. 2.80 కోట్లుగా ఉంటుందని చెప్పారు. కీలక నిందితుడు రామును అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. అత్యంత నాణ్యమైన శీలావతి రకం గంజాయి సీజ్ చేశారు. గంజాయి పోర్టుల ద్వారా విదేశాలకు తరలించేందుకు యత్నం చేస్తున్నట్లు గుర్తించారు. అంతర్జాతీయ మార్కెట్లో దాదాపు 400 కోట్ల రూపాయల విలువ ఉంటుందని అంచనా వేశారు. మహారాష్ట్ర కు చెందిన మారుతి పటేల్ పరారీలో ఉన్నాడని త్వరలో అరెస్ట్ చేస్తామని తెలిపారు.



# పుట్టినరోజున ఆలయ నిర్మాణానికి విరాళం

**- బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కృష్ణమోహన్**

**చేవెళ్ల ఆగస్టు 17 (నినాదం న్యూస్):**



పుట్టినరోజున నూతన ఆలయ నిర్మాణానికి విరాళం ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కృష్ణమోహన్ ముదిరాజ్ ఆనందం వ్యక్తం చేశారు. శనివారం చేవెళ్ల బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు క్రిష్ణమోహన్ ముదిరాజ్ తన పుట్టినరోజు సందర్భంగా తన వంతు సాయంగా పామేన గ్రామంలో నిర్మిస్తున్న వీరభద్ర స్వామి గుడికి 21000 వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు. వీరభద్ర స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయం చేస్తారని అన్నారు. విరాళం అందజేసిన కుటుంబం ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామస్తులు యువకులు ఆలయ కమిటీ వారు అభినందనలు తెలియజేశారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి శాలువ తోసన్మానించారు.ఈ కార్యక్రమంలో యువకులు మరియు గ్రామ పెద్దలు.కొయ్యడ రాములు ఎంపిటిసి సత్యనారాయణ చారి నరేందర్ రెడ్డి జంగారెడ్డి.ఆత్మలింగం శ్రీకాంత్ రెడ్డి నిరంజన్ చారి.తెలుగు రవి కావలి వెంకటేష్ సచిన్ ఎర్ర శ్రీకాంత్ గురోతం తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ రాజా జన్మదిన వేడుకల్లో జై కే శేఖర్ యాదవ్, రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 17 (నినాదం న్యూస్)**



భారతీయ జనతా పార్టీ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కో – కన్వీనర్ శివాజీ రాజా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ రాజా ను అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ బిజెపి నేత రావుల శేషగిరి పార్టీ ముఖ్య నేతలతో కలిసి వారిని శాల తో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.వీరితోపాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొని శివాజీ రాజాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కేఎం పాండు విగ్రహానికి నివాళులర్పించిన కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 17 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తండ్రి స్వర్గీయ కేఎం పాండు జయంతి సందర్భంగా బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి చింతల్ లో పాండు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కత్బుల్లాపూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ హాజరై కేం పాండు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగారం మల్లేష్, మురళీకృష్ణ, జగదీష్, లక్ష్మణ్ గౌడ్, నవీన్, శివ, రాజు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై దాడులను ఖండించకపోవడం దుర్మార్గం

**- భారతీయ జనతా పార్టీ కడ్తాల్ అధ్యక్షులు పాత్లావాత్ మాన్య నాయక్**

**మహేశ్వరం, ఆగస్టు 17 (నినాదం న్యూస్)**



పశ్చిమబెంగాల్లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణిస్తున్నాయని భారతీయ జనతా పార్టీ కడ్తాల్ అధ్యక్షులు పాత్లావాత్ మాన్య నాయక్ విమర్శించారు. అక్కడ మహిళ ముఖ్యమంత్రి ఉన్నా.. అతివలకు భద్రత లేదని, కోల్ కతాలో జూనియర్ వైద్యురాలు హత్యా చార ఘటన అందుకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గానీ, గత భారాస ప్రభుత్వం గానీ పశ్చిమబెంగాల్లో లో మహిళలపై జరుగుతున్న దాడులను ఖండించకపోవడం దుర్మార్గమన్నారు. శనివారం నినాదం న్యూస్ జర్నలిస్ట్ సింగ్‌తో ఆయన మాట్లాడారు. మహిళ హత్య కేసుకు సంబంధించి మమతా బెనర్జీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిందని విమర్శించారు. కేసును సీబీఐకు బదిలీ చేసేందుకు జాప్యం చేశారని, ఈ జాప్యం కీలక ఆధారాల తారు మారు అయ్యేందుకు కారణమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్, భారాస పార్టీలకు మహిళలంటే తీవ్ర వివక్ష అని, గత భారాస ప్రభుత్వ మొదటి కేబినేట్లో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించక పోగా, కాంగ్రెస్ సర్కారు కూడా మహిళలకు నామమాత్ర ప్రాతినిధ్యం కల్పించిందన్నారు. ాయాంలో మహిళల పరిస్థితి ఘోరంగా తయారైందన్నారు.

# కూకట్ పల్లిని అవినీతి కూపంగా మార్చారు

**బిఆర్ఎస్ ది మాఫియా తరహా దోపిడీ - కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్**

**కూకట్ పల్లి, ఆగస్టు 17 (నినాదం న్యూస్) :**



కూకట్ పల్లి నియోజకవవర్గాన్ని అవినీతి కూపంగా మార్చారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. శనివారం ఆయన బాలానగర్‌లోని పార్టీ కార్యాలయంలో నినాదంతో మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని ఖాళీ స్థలాలు, చెరువులు కబ్జా చేయడంతో పాటు ఫుట్ పాత్ లు, పార్కులు ఆక్రమణకు గురయ్యాయని అన్నారు. బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు మాఫియా పద్ధతిలో దోపిడీకి పాల్పడ్డారని విమర్శించారు. అడిగే నాథుడు లేక, అధికారులు పట్టించుకోకపోవడం వల్ల గత పది ఏళ్లుగా ఇక్కడి ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నాయకులు వీటిని కబ్జా చేశారని విమర్శించారు. ఖాళీ స్థలాలలో హెడ్ లు నిర్మించి అక్రమంగా అద్దె వసూలు చేశారన్నారు. ఫుట్ పాత్‌లలో షాప్ లు, నర్సరీలు నిర్వాహకులు, ఫ్లై ఓవర్ల కింద తోపుడు బండ్ల చిరు వ్యాపారులను కూడా ఈ అక్రమార్కులు వదిలిపెట్టలేదన్నారు. వారి వద్ద రోజు చొప్పున అద్దె వసూళ్లు చేసే వారని తెలిపారు. కూకట్ పల్లిలోని అన్ని చెరువులలో ఎఫ్టిఎల్, బఫర్ జోన్లు వారి కబ్జా దాహానికి మాయమయ్యాయి అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారికంగానే చెరువులో నీరు ఉన్నంతవరకే చుట్టూ కట్ట నిర్మించి, ఎఫ్టిఎల్, బఫర్ జోన్లను అప్పనంగా మింగేశారని అన్నారు. ప్రభుత్వం అండతో మైసమ్మ చెరువు నుండి వచ్చే నాలాను బోరబండ ప్రజలు నివాసత ప్రాంతానికి మళ్ళించి, ఓ భారీ నిర్మాణ సంస్థ భూ అక్రమణకు పాల్పడిందని అన్నారు. బిఆర్ఎస్ చెప్పిన చెరువుల సుందరీకరణ అతి పెద్ద స్కామ్ అని వర్ణించారు. ఇంత పెద్ద ఎత్తున ఘోరాలు జరగడానికి నియంతృత్వ ఏకచత్రాధిపత్య పాలనే కారణమని వివరించారు. 93 ఎకరాల గోపాల్ నగర్ లే అవుట్ లో 10 ఎకరాలు పార్కు స్థలం ఉండాలని, అది అక్రమ లేఅవుట్ అయినప్పటికీ కొంత మేర వదిలిన పార్కు స్థలాన్ని సైతం కబ్జా చేస్తున్నారని అన్నారు. ఈ విషయాలపై ఇప్పటికే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, ఇవిడిఎం ప్రకాష్ రెడ్డి, చెరువుల పరిరక్షణ విభాగం, తహసిల్దార్, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇందుకు స్పందించిన అధికారులు చెరువుల సర్వే మ్యాప్ తీసుకుని కబ్జాల జాబితాను తయారు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ముదిరాజ్ లు, గంగపుత్రుల కోసం ఏర్పాటుచేసిన చేపల మార్కెట్ సైతం అవకతవకల పాలైందని విమర్శించారు. ఇక్కడ ప్రభుత్వం కేటాయించిన లబ్ధిదారులు లేరని, కొంతమంది మినహాయిస్తే పూర్తిగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు అక్రమ దందా నడుపుతున్నారని అన్నారు. చేపలు పట్టుకునే సామాజిక వర్గం కాకుండా ఇతర వర్గానికి చెందిన అధికార పార్టీ అనుచరులు దీనికి పెత్తనం చెలాయిస్తున్నారని అన్నారు. ఇక్కడి మార్కెట్లో మొత్తం 86 దుకాణాలు ఉండగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 900 నుండి 9వేల వరకు అద్దె ఉందన్నారు. కానీ అక్రమార్కులు 20వేల వరకు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధన లకు విరుద్ధంగా జరిగే ఈ అక్రమ వసూళ్లను అక్కడి పాలనా కమిటీ జనరల్ సెక్రెటరీ చేపట్టడం విచారకరం అన్నారు. వీటితోపాటు మెయిం టెనెన్స్, విద్యుత్ బిల్లులు వసూళ్లు చేస్తున్నారని తెలిపారు. ఏకంగా ఐస్ క్రీమ్ పెట్టలు అద్దెకు ఇచ్చే వ్యాపారాన్ని కూడా నడుపుతున్నారన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధివిధానాలకు వ్యతిరేకంగా ఇక్కడ మార్కెట్ నిర్వహణ జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ కాంప్లెక్స్ ముందు బాగాన హోటల్ నిర్వాహకుల వద్ద ఏకంగా 25000 అద్దె వసూలు చేస్తున్నారని తెలిపారు. తమ పరిశీలనతో పాటు ఫిషరీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ సందర్శించినప్పుడు కూడా ఈ విషయాలు వెలుగు చూశాయని తెలిపారు. ఇక్కడ జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఇప్పటికే మత్స్యశాఖ జిల్లా అధికారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇంతకుముందు కేటాయింపులు రద్దుచేసి నూతనంగా సదరు సామాజిక వర్గాలకు మాత్రమే కేటాయింపులు జరపాలని అధికారులను కోరామన్నారు. తమ ఫిర్యాదులపై విచారణ జరిపించి చర్యలు తీసుకు నేందుకు జిల్లా అధికార యంత్రాంగం సానుకూలంగా స్పందించింది అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన కొనసాగిస్తు న్నారని కొనియాడారు. చెరువులు ప్రభుత్వ స్థలాల కబ్జాలను విముక్తి చేసి పరిరక్షించడం కోసం హైడ్రా ఏర్పాటుచేసి, సీనియర్ ఐఏఎస్ అధికారి రంగనాథ్‌ను కమిషనర్‌గా నియమించడం ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలియజేస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో కబ్జాలన్నింటినీ తప్పకుండా ఈ ప్రభుత్వం వెలికితీస్తుందని, ఎంత పెద్దవారినైనా వదిలిపెట్టకుండా శిక్షిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. చెరువుల పరిరక్షణ విభాగం నిద్రపోవడం వల్లే ఇదంతా జరుగుతుందని, కబ్జాల విముక్తి తర్వాత చుట్టూ కంచె నిర్మించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వాటిని కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుబంధంగా నడిపించాలని ప్రభుత్వాన్ని కోరారు. కూకట్ పల్లి నియోజకవర్గం లో గత పదేళ్లుగా కొనసాగిన కబ్జా పర్వం, అధికారిక మాఫియా నుండి ఈ నియోజకవర్గ ప్రజలకు విముక్తి కల్పించేందుకు నిరంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమన్వయంతో తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# అవినీతికి కేరాఫ్‌గా కోదాడ ఎంఆర్ఓ ఆఫీస్

**(మొదటిపేజీ తరువాయి..)**

ప్రస్తుతం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలోని నర్రా గురుప్రసాద్ మరణించడంతో వారి వారసులకు భార్య నర్రా పద్మ, నర్ర కోటేశ్వరరావు, నర్రా భరత్ లకు ఫౌతి కోసం 29వ తేదీ సెప్టెంబర్ 2023న మీ సేవలో 50 వేల రూపాయలు చలానా, ధరణి నందు ఫౌతీ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కానీ దానిని రిజెక్ట్ చేసి వారిని అనేక ఇబ్బందులు పెట్టి చివరకు నగదు డిమాండ్ చేశారు... 50,000 లంచం తీసుకుని తాసిల్దార్ సాయి గౌడ్, ఆర్ ఐ సుజిత్ కుమార్ ల పై బాధితులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. 1,50,000 డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కి ఇవ్వాలని ధరణి ఆపరేటర్ నవీన్ రెడ్డి ద్వారా రైతుల్ని డిమాండ్ చేస్తున్న వాయిస్ రికార్డింగ్ సోషల్ మీడియాలో హల్చల్ చేస్తుంది. ఇంత జరుగుతున్న కొంతమంది అధికారులను కాపాడడం కోసం వార్త బయటకు పొక్క కుండా తమ ప్రయత్నాలు చేస్తున్నారు. అధికారులు స్పందించి విచారించి రైతుల సమస్యలు పరిష్కరించి తప్పు చేసిన అధికారులను చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**నివేదికను ఉన్నతాధికారులకు పంపించాం**

**- కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ.**

కోదాడ రెవెన్యూ కార్యాలయంలో అధికారులు డబ్బులు డిమాండ్ చేశారని విషయం మా దృష్టికి వచ్చింది. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేసి నివేదికను ఉన్నత అధికారులకు పంపించాం. వారి ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటాం.

# భూముల సమస్యలన్నిటికీ శాశ్వత మార్గదర్శకాలను రూపొందించాలి

**(మొదటిపేజీ తరువాయి..)**

పట్టాదారులకు 6,69,676 ఎకరాల పోడు భూమి పంపిణీ ప్రక్రియను పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.కమ్యూనిటి ఫారెస్ట్ రైట్స్ కింద 3,427 దరఖాస్తులు రాగా, 721 దరఖాస్తుదారులకు పట్టాలు అందించగా, పలు కారణాలతో 1,024 దరఖాస్తులను పెండింగ్ లో పెట్టినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా పోడు భూముల పై హక్కుల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు ఆన్లైన్ లో నమోదుకావాలని, తిరస్కరించిన దరఖాస్తుల విషయంలో తిరస్కరణకు కారణాలను వివరించాలని మంత్రి అధికారులకు స్పష్టం చేశారు.అటవీ భూములు, రెవెన్యూ భూముల విషయంలో నెలకొన్న వివాదాన్ని పరిష్కరించేందుకు కమిటి వేసి సమస్యను పరిష్కరించాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఇతర సాంప్రదాయ అటవీ నివాసుల (ఓ టి ఎఫ్ డి) కేటగిరీలో పోడు భూములు పొందిన గిరిజనేతర లబ్ధిదారుల వివరాలను పునః పరిశీలించాలని మంత్రి సురేఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ అడవులు, గిరిజనుల మధ్య నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ఆయా జిల్లాల కలెక్టర్లు, ఐటిడిఎల పిఓలు, డిఎఫ్ఓలు సామరస్యపూర్వకంగా, సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. అటవీ భూముల్లో మౌలిక సౌకర్యాల కల్పన సమయంలో అడవుల రమణీయత దెబ్బతినకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.పోడు భూముల సమస్యల పరిష్కారం దిశగా ఆదర్శవంతమైన విధివిధానాలను రూపొందించాక, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సమావేశాన్ని నిర్వహించి, మార్గదర్శకాలకు ఆమోదం లభించేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని మంత్రి సురేఖ అటవీశాఖ ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు పట్ల హర్షం

**- శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్**

**శేరిలింగంపల్లి, ఆగస్ట్ 17 (నినాదం న్యూస్) :** 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ అమలు కావడం సంతోషకరమని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ హర్షం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పుని పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సంబరాల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్ర సీఎం ఏ.రేవంత్ రెడ్డి వెంటనే తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చేపడతామని తెలపడం చాలా సంతోషమని వారికి శేరిలింగంపల్లి ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.అసెంబ్లీ సాక్షిగా వెంటనే దేశంలో మొట్టమొదట తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చేపడతామని వారు స్పష్టం చేయడం జరిగిందని,ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ 30 ఏళ్ల తర్వాత అమలు కావడం చాలా సంతోషకరమని ఈ ఉద్యమంలో ఎంతోమంది ప్రాణ త్యాగం చేశారని,వారి త్యాగఫలమే ఈరోజు వచ్చిన వర్గీకరణ సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పని,ఈ తీర్పు కాంగ్రెస్ పార్టీ విజయం,కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన ఉషామెహ్రా కమిషన్ యొక్క నివేధికా ఆధారంగానే ఏడుగురు జడ్జీలతో కూడిన ధర్మాసనం వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు,జిల్లా నాయకులు,డివిజన్ అధ్యక్షులు,కార్యకర్తలు, మహిళలు, ఎస్.సి,ఎస్.టి సెల్ నాయకులు,యూత్ కాంగ్రెస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆడపిల్లకి రక్షణేది ?

**- మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర మహిళా కమిషన్ విఫలం**
**తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వడ్డే భీమరాజు**



**కొడంగల్ ఆగస్ట్ 17 (నినాదం న్యూస్) :**

ఆగస్టు 9వ తారీఖున పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కోల్ కత్తాలో 31 సంవత్సరాల వైద్య విద్యార్థిని మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని శనివారం రోజు ఆర్ ఎస్ యు రాష్ట్ర కార్యాలయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు భీమరాజు మాట్లాడుతూ రోజురోజుకి మహిళలపై కామాంధుల అరాచకాలు పెరిగిపోతున్నాయని 78 సంవత్సరాలు ఈ స్వతంత్ర భారతంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దిశా, నిర్భయ, ఫోక్సో లాంటి చట్టాలెన్ని ఉన్ననప్పటికీ ఆడపిల్లల కి ఎటువంటి రక్షణ లేదని, చట్టాలన్నీ డబ్బున్న వారి చేతుల్లో చుట్టాలుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. తల్లి జన్మనిస్తే డాక్టర్లు పున:ర్జన్మణిస్తున్నారని అటువంటి డాక్టర్స్ పై లైంగిక వేధింపులు జరపడం చాలా బాధాకరమన్నారు. తక్షణమే సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అక్కడి రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ కి అప్పగించిందని వారు సమగ్ర దర్యాప్తు చేసి వైద్య విద్యార్థి పై లైంగిక వేధింపులకు పాల్పడి అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. ఇటువంటి సంఘటనలు పున:రావృతం కాకుండా చూడవలసిన బాధ్యత రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పై ఉందని అన్నారు.అలాగే వైద్య విద్యార్థిని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శేఖర్, అనిల్, శివ మహిళలు భూమిక, విజయశాంతి కవిత మమత అనిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రేమను బంధాలకు ప్రతీక రక్షా బంధన్

## బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో రక్షా బంధన్





**చేవెళ్ళ,ఆగస్టు 17 (నినాదం న్యూస్)ః**

అన్నాచెల్లెళ్లకు అక్క తమ్ముళ్లకు ప్రేమను బంధాలకు బంధమే రక్షాబంధన్ అని, రక్షా బంధన్ అంటే రక్షణ బంధమని చేవెళ్ల బ్రహ్మకుమారిస్ అన్నారు. శని వారం ప్రజాపిత బ్రహ్మకుమారీస్ చేవెళ్ల ఆర్డీవో సాయిరాం మండల తహసిల్దార్ కృష్ణయ్య, చేవెళ్ల ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వర్లకు రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి రక్షా బంధన్ రక్షాబంధన్ జరుపుకున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారిస్ మాట్లాడుతూ... రక్షా బంధన్ రోజునే జంజాల పూర్ణమిగా కూడా పిలుస్తారని, చరిత్రలో ఈ పర్వదినానికి ఎంతో ప్రాచుర్యం ఉందన్నారు. పురాణాల్లో సైతం రాఖీ పౌర్ణమికి ఎంతో విశిష్టత ఉందన్నారు. పూర్వం రాజులు యుద్ధానికి వెళ్లేటప్పుడు తమ భర్తలు క్షేమంగా తిరిగి రావాలని అప్పట్లో వారి సతీమణిలు రాఖీలు కట్టి పంపేవారని చరిత్ర చెబుతుందన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటా సోదరసోదరీ మణిలు ఎంతో అనుబంధంగా ఈ పండగను జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారిస్ భాగ్యలక్ష్మి, శశికళ, స్రవంతి, బాల్ రెడ్డి, గోపాల్, పాండు, రాఘవేంద్ర చారి, వేణుగోపాల చారి, తదితరులు పాల్గొన్నారు.





# కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరిన కాంగ్రెస్,బీఆర్ఎస్ నేతలు

**శేరిలింగంపల్లి, ఆగస్ట్ 04 (నినాదం న్యూస్) :**

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి, తాండకు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు గడ్డం జనార్ధన్, గడ్డం ఆనంద్, పలపు చంద్రమౌళి, బ్యాగారి రామకృష్ణ, గడ్డం బాలరాజు, గడ్డం స్వామి, గడ్డం ప్రభు, గడ్డం శ్రీను, గడ్డం నరేష్, రాజేష్, రామకృష్ణలు ఆదివారం గచ్చిబౌలి డివిజన్ లో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈ మేరకు వారికి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి అనేక మంది బీజేపీలో చేరుతున్నారని అన్నారు.గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో అతి తక్కువ కాలంలోనే చేసి చూపించిందని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమం,అభివృద్ధే ఏకైక అజెండాగా ముందుకు సాగుతున్న బీజేపీ పార్టీని ఎదుర్కొనే సత్తా ఏ పార్టీకి లేదని అన్నారు. బీజేపీ పార్టీని నమ్మి చేరిన వారికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు.కష్టపడ్డ వారికి పార్టీలో సముచిత స్థానం తప్పక లబిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకులు, ములగిరి శ్రీనివాస్,శేఖర్, ప్రకాశ్ ,మహేష్, శేఖర్,రాజు,సురేష్, రంగస్వామి, శ్రీశైలం,రాజు,మధు,నగేష్ క్రాంతి, వెంకటేష్, శివ,రంగస్వామి, స్థానిక నేతలు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందించిన భీమ్ భరత్



**చేవెళ్ల ఆగస్టు 17 (నినాదం న్యూస్):**

చేవెళ్ల నియోజకవర్గంలోని నవాబ్ పేట్ మండలం అక్నాపూర్ గ్రామానికి చెందిన ఊరెంట బంద్యమ్మ కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతు శనివారం ఉదయం మరణించింది. ఈ విషయం తెలుసుకున్న లిచేవెళ్ళ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి పామెన భీమ్ భరత్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబానికి.. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా ఆర్థికసాయం అందజేశారు. వారి వారి కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటామని,భరోసా ఇస్తూ, మునుముందు ప్రభుత్వం తరపున వారి కుటుంబాన్ని ఆదుకుంటామని మరోసారి ఇచ్చారు.

# ప్రజా పంపిణీ బియ్యం పట్టివేత

**మంథని ఆగస్టు 17 (నినాదం న్యూస్)**

ప్రజా పంపిణీ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్నారని సమాచారం మేరకు సివిల్ సప్లయర్ డిటి రవీందర్ శనివారం పట్టుకున్నారు. సిద్ధపల్లి గ్రామం వద్ద వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా 5 క్వింటాళ్లు బియ్యం ఎలాంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తున్నారని తెలిపారు. వివరాల్లోకి వెళ్తే గండికోట అంజి గత కొంతకాలంగా ప్రజల వద్ద తక్కువ రేటుకు బియ్యాన్ని కొని దానిని రాచర్ల రమేష్ అనే వ్యక్తికి ఎక్కువ రేటుకు అమ్ముకొని లాభం పొందుతున్నానని తెలిపాడు. అనతరం వాహనాన్ని మంథని పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయగా గండికోట అంజి రాచర్ల రమేష్ లపై మంథని ఎస్ఐ దేగల రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## నాణ్యమైన బేకరీ పదార్థాలు అందించాలి

**- ఎంఏ బేకర్స్ ప్రారంభోత్సవంలో సొంటి రెడ్డి పున్నారెడ్డి**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 17 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం 125 డివిజన్ చంద్రగిరి నగర్ చౌరస్తాలో అహమ్మద్ నూతనంగా ఏర్పాటు చేసిన ఎంఏ బేకర్స్ ప్రారంభోత్సవానికి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సొంటి రెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ బేకర్స్ యాజమాన్యం వినియోగదారులకు నాణ్యమైన పరిశుభ్రమైన బేకర్ ఆహార పదార్థాలు అందించాలని సూచించారు. బేకరీ వ్యాపారం త్వరితగతిన అభివృద్ధి సాధించాలంటే ప్రజల మన్ననలు పొందుటకు నాణ్యమైన, రుచికరమైన బేకరీ పదార్థాలను సరఫరా చేసి అభివృద్ధి సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఉపకార వేతనాల కొరకు దరఖాస్తుల స్వీకరణ!

**- జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్**

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 17(నినాదం న్యూస్ )**

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాలలో 1 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలు, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు / సంస్థలలో ఇంటర్, ఒకేషనల్, ప్రొఫెషనల్, డిగ్రీ ఆపై తరగతులు / కోర్సులు పోస్ట్ గ్రాడ్యుయేట్ చదువుతున్న దివ్యాంగ విద్యార్థినీ విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కొరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలకు ఈ నెల 31వ తేదీ, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు అక్టోబర్ 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనుటకు కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు-2, నూతన ఆదాయ ధ్రువీకరణ పత్రం (1 లక్ష రూపాయల లోపు), వైకల్య ధ్రువీకరణ పత్రం (వైకల్యం కనిపించినట్లు వైద్య ధ్రువీకరణ పత్రం/సదరం కనీసం 40 శాతం), బోనఫైడ్/స్టడీ ధ్రువీకరణ పత్రం జతపరిచి, ప్రైవేట్ కళాశాల లో చదివే విద్యార్థులు కళాశాల యొక్క ప్రభుత్వ గుర్తింపు పత్రం జతపరచవలసి ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మృతుని కుటుంబానికి అండగా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్

**జమ్మికుంట,ఆగస్టు 17 (నినాదం న్యూస్)**

జమ్మికుంట పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు బొద్దుల శ్రీనివాస్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా బస్సు ఢీకొని మృతి చెందగా వారి కుటుంబానికి జమ్మికుంట ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ అండగా నిలిచి 47వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా జమ్మికుంట టిపిటిఎల్ ఏ అధ్యక్షుడు పల్లె రాంరెడ్డి మాట్లాడుతూ బొద్దుల శ్రీనివాస్ మృతి ప్రైవేట్ టీచర్స్ అందరికి దిగ్భ్రాంతి కలిగించిందని వారు లేని లోటు ఆ కుటుంబానికి తీర్చలేనిదని అన్నారు.. వృత్తి రీత్యా బొద్దుల శ్రీనివాస్ వారి సతీమణి అనూష కూడా ప్రైవేటు టీచర్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండగా ఇలాంటి సంఘటన జరగడం బాధాకరమని వారికి ప్రైవేట్ టీచర్స్ అండగా ఉన్నామని తెలుపుటకు తమ వంతుగా 47వేల రూపాయలు పోస్ట్ ఆఫీసు లో వారి కూతురు పేరుమీద ఫిక్స్ చేశామని తెలిపారు. గతంలో కూడా ప్రైవేట్ టీచర్ మృతిచెందితే జమ్మికుంట ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్ నుండి కొంత ఆర్థిక సహాయం అందించామని ఇలాంటి సంఘటనలు జరగడం నిజంగా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పల్లె రామిరెడ్డి, ఉపాధ్యక్షులు స్వర్ణలత, సభ్యులు అంజిబాబు,సదయ్య, రఘుపతి, జి రామ్ రెడ్డి సభ్యులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటిన ఎమ్మెల్యే అరెకపూడి



**శేరిలింగంపల్లి, ఆగస్ట్ 17 (నినాదం న్యూస్) :**

స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని చందానగర్ డివిజన్ పరిధిలోని ఫ్రెండ్స్ కాలనీలో అధ్యక్షులు దుప్పెల్లి వెంకటేశం ఆధ్వర్యంలో జరిగిన వనమహోత్సవం కార్యక్రమంలో కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, కాలనీవాసులతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఫ్రెండ్స్ షిప్ డే గుర్తుగా ఫ్రెండ్స్ కాలనీలో మొక్కలు నాటడం సంతోషమని అన్నారు. అన్ని బంధాల కన్నా స్నేహం బంధం చాలా గొప్పదని , స్నేహితుల రోజు గుర్తుగా మొక్కలు నాటడం చాలా అభినదించదగ్గ విషయమని , నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఫ్రెండ్స్ కాలనీ లాగా ప్రతి కాలనీలో వనమహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు. కాలనీ లో ప్రధాన రహదారికిరువైపుల అంతర్గత రోడ్లలో మొక్కలు నాటడం జరిగినది అని, కాలనీ లో ప్రతి ఒక్కరు బాగసామ్యం అయి మొక్కలు పెట్టి వాటిని పెంచి పెద్ద చేసే బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, ప్రసాద్, వెంకటేష్, అక్బర్ ఖాన్, గుడ్ల ధనలక్ష్మి, నరేందర్ బల్లా, వరలక్ష్మి,భవాని, మాధవి ,ఫ్రెండ్స్ కాలనీ అధ్యక్షులు వెంకటేష్, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నవీన్ పట్నాయక్ , ఉపాధ్యక్షులు చంద్రకాంత్ ,కాలనీ పెద్దలు కృష్ణానాయక్ , సి న్ నాథ్ , ప్రకాష్ రెడ్డి ,ఉపేందర్ దీప్, రమేష్ బాబు , వేణుగోపాల్, ఫసిహుద్దీన్, రవీంద్రనాథ్,డాక్టర్ గోవర్ధన్, గోవర్ధన్ రెడ్డి, వెంకటస్వామి, రవీంద్ర, రమేష్, పార్ధసారధి రెడ్డి, ప్రకాష్ , శ్రీనివాస్, కిరణ్, చౌదరి,వేణుగోపాల్, రఘునాథ్ రెడ్డి రవీందర్ రెడ్డి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గాంధీ,గచ్చిబౌలి దళిత సోదరులు**

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు వెలువరించిన చరిత్రాత్మక తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గచ్చిబౌలి డివిజన్ దళిత సోదరులు శనివారం వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నివాసంలో



ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారత రాజ్యంగ నిర్మాత ,భారత రత్న డా. బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి దళిత సోదరులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్రంలోఎస్సీ వర్గీకరణ ను వెంటనే అమలు చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే గాంధీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. దశాబ్దాలుగా వెనుకబడ్డ ఎన్నో పేద కులాలకు ఈ చరిత్రాత్మక తీర్పు వల్ల న్యాయం జరుగుతుందని ప్రతి ఒక్కరం ఆశిద్దాంమని తెలుగు రాష్ట్రాల్లో ఈ విషయాన్ని తెర మీదికి తీసుకొచ్చి మూడు దశాబ్దాల పోరాటాన్ని నిర్మించినవ ంద కృష్ణ మాదిగ కి, మిగతా ఉద్యమకారులందరికీ, ఈ అంశాన్ని సమర్థించిన అన్ని రాజకీయ పార్టీలకు ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్ ముదిరాజు, మంత్రిప్రగడ సత్యనారాయణ,కాశినాథ్ యాదవ్, వినోద్, మల్లేష్, రాజేందర్,శ్రీనివాస్, వేణు గోపాల్ రెడ్డి, రాజేష్, పింటు,శ్రీను, సంతోష్,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి డివిజన్ సమస్యలపై అధికారులతో ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి

**- పాల్గొన్న రవికుమార్ యాదవ్,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**

**శేరిలింగంపల్లి, ఆగస్ట్ 03 (నినాదం న్యూస్) :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు శనివారం చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి శనివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,జలమండలి అధికారులతో కలిసి కాలనీ వాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమ కాలనీలో గత కొన్ని ఏళ్లుగా ఉన్న డ్రైనేజీకి అవుట్ లెట్ సమస్య చర్యలు తీసుకోవాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి లను కోరారు. దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు. డ్రైనేజీకి అవుట్ లెట్ ను ఏర్పాటుచేసి, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, అందుకు కావలసిన



ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతిపాదనలు సిద్ధం కాగానే నిధులు మంజూరు చేయించి త్వరగా పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తామని తెలిపారు. అనంతరం తమ కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రెన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం, విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఇప్పటికే డివిజన్ పరిధిలో అనేక సమస్యలను పరిష్కరించామని, ఇంకా ఏ సమస్యలు ఉన్న పరిష్కరిస్తామని ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ విశాలాక్షి, జలమండలి మేనేజర్ అభిషేక్ రెడ్డి, నవోదయ కాలని వాసులు,సీనియర్ నాయకులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్ఎంపి వైద్యుడు అరెస్ట్

**మంథని ఆగస్టు 17 (నినాదం న్యూస్)**

ముత్తారం మండలం, ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన బుద్ధ రమేష్ ఆర్ఎంపి వైద్యుడుని శనివారం అరెస్టు చేసినట్లు మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. రాజు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ విధించిన నిబంధనలను ఉల్లంఘించి సర్టిఫికెట్స్ లేకుండా ఏలాంటి అనుమతులు లేకుండా గ్రామంలో ఆర్ఎంపీగా చలామణి అవుతూ ప్రజలకు చికిత్సలు చేస్తూ ఇంజక్షన్లు, గ్లూకోజ్ లు పెడుతున్నాడన్నారు. అలా పెట్టడం వల్ల మనిషి ప్రాణాలకు ప్రమాదామని తెలిసికూడా ఆర్ఎంపీగా గ్రామంలో చలామణి అవుతూ 12 ఆగస్టు రోజున రంగయ్యపల్లి గ్రామానికి చెందిన సోమిశెట్టి నారాయణ తన కూతురుకు ఆరోగ్యం బాగాలేదని కాళ్లు, చేతులు గుంజుతున్నాయని తెలుపగా బుద్ధ రమేష్ వాళ్ళింటికి వెళ్లి ప్రథమ చికిత్స చేయకుండా




ఇంజక్షన్ వేసి, గ్లూకోస్ పెట్టడంతో అది వికటించి బిపి తక్కువై, పల్స్ ఎక్కువ అవ్వడంతో ఆమె సీరియస్ గా ఉండడంతో కరీంనగర్, హైదరాబాద్ లో చికిత్స తీసుకున్నా కూడా తగ్గకుండా ఆమె చికిత్స పొందుతూ 14 రోజున ఉదయం సుమారు 11 గంటల సమయంలో ప్రసన్న మరణించిందని తెలిపారు. దాంతో మృతురాలి తండ్రి నారాయణ బుద్ధ రమేష్ పై ఫిర్యాదు చేయగా అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ముత్తారం రామగిరి మంథని మండలాల చెందిన ఆర్ఎంపీలకు మంథని సీఐ రాజు పలు సూచనలు చేశారు. ప్రిస్క్రిప్షన్ వ్రాయడం గాని ల్యాబ్ టెస్ట్ లు రాయడం గానీ చేయరాదన్నారు. .ఐవీ ఫ్లూయిడ్స్ ఇవ్వడం యాంటీబయాటిక్ మందులు ఇవ్వడం లాంటివి చేయరాదు అన్నారు. గ్రామాలలో ఎవరైనా ఆర్ఎంపీలు గాని, పిఎంపీలు గాని ఎలాంటి అనుమతులు కానీ, సర్టిఫికెట్లు కానీ లేకుండా ప్రజలకు ప్రథమ చికిత్స కాకుండా తమ సొంతంగా గ్లూకోజ్ గాని ఇంజక్షన్ అని వేయరాదనీ అలా వేసినట్లయితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోపడతాయని హెచ్చరించారు.